నవతెలంగాణ

ఆదిలాబాద్

1

బుధవారం | సెప్టెంబర్ 27, 2023 | www.navatelangana.com

30న ఆదివాసీ గిరిజనుల సమావేశం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఈ నెల 30న కేస్లాపూర్ నాగోబా దర్బార్ హాలులో నిర్వహించే ఆదివాసీ గిరిజనుల సమావేశాన్ని విజయవంతం చేయాలని కేస్లాపూర్ సార్మెడి, నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్ పేర్కొన్నారు. మంగళవారం కేస్లాపూర్ గ్రామంలో గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండల కేంద్రంలో కుమురం భీం విగ్రహావిష్కరణ, జీవో నెంబర్ 3, ఉద్యమ కార్యాచరణపై సమావేశం ఉంటుందని తెలిపారు. అన్ని ఆదివాసీ సంఘాల నాయకులు, గ్రామ పటేళ్లు, సార్మెడిలు, ప్రజాప్రతినిధులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెట్టి రాజేశ్వర్ పటేల్, కినక శేకు(మహాజన్), మెస్రం బాదిరావ్(దేవారి), మెస్రం నాగనాథ్, కొట్నాక్ బారిక్‌రావ్, మెస్రం దర్ము, తొడసం సాగర్, హెరాకుమ్ర మధు పాల్గొన్నారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్ విజేత ఆర్.వేదిత



ఆసిఫాబాద్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శారద గణేష్ మండలి బాపునగర్ వద్ద నిర్వహించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ లక్కీ డ్రాలో కాగజ్ నగర్‌కు చెందిన ఆర్.వేదిత(టోకెన్ నెంబర్ 48) విజేతగా నిలిచారు. మంగళవారం గణేష్ మండలి అధ్యక్షుడు పుల్లూరి రవి అధ్యక్షతన ఎంపీపీ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న, సర్పంచ్ భీమేశ్ ముఖ్యఅతిధులుగా హాజరై డ్రా నిర్వహించారు. పకడ్బందీ ఏర్పాట్లు చేసి లక్కీ డ్రా మొత్తాన్ని కూడా వీడియో ద్వారా టోకెన్ రాసిన ప్రతి ఒక్కరు చూసే విధంగా లైవ్ లింకు పంపించారు. గంటపాటు ఉత్కంఠ భరితంగా సాగిన లక్కీడ్రాలో వేదిత విజేతగా నిలిచింది. నిర్వాహకులు విజేతకు బైక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గీత, మంగ, అశ్విన్, శ్రీనివాస్, మహేందర్, వివేక్, రజినీ, విగ్నత, ఆనంద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి

ఆసిఫాబాద్: ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారిణి, వీరవనిత, తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బీసీల రాజ్యాధికారం కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం, బాలేష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్‌కుమార్, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, మండల అధ్యక్షులు సిరికొండ సాయికృష్ణ, నాయకులు జంజిరాల ప్రణయ్, ఆవిడపు తరుణ్, అనుమాండ్ల సిద్దార్థ్ పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రజక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రజక సంఘం అధ్యక్షుడు చందాల సాయినాథ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక ఐలమ్మ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజ్‌మహమ్మద్, వీరయ్య, రాజన్న, సలీం, ఈశ్వర్, లక్ష్మణ్, ముత్యం రవి పాల్గొన్నారు

సిర్పూర్(టి) : తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించిన చాకలి ఐలమ్మ జయంతి తాలుకా రజకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రజకుల నాయకులు మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి ఐలమ్మను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

ఎస్సీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

వేమనపల్లి : సంపుటం ఎస్సీ కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం, గ్రామపంచాయతీ అధికారులు విఫలమయ్యారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దూర్కే మోహన్ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో అందరికీ వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటు చేయించడంలో విఫలమయ్యారని తెలిపారు. మరుగుదొడ్డి సౌకర్యం లేకపోవడంతోటే ఎస్సీ కాలనీ ఇండ్ల దగ్గరే బహిర్భూమికి వెళ్తున్నారన్నారు. వర్షం పడితే దుర్వాసన వెదజల్లుతోందని పేర్కొన్నారు. అక్కడి నుండి ఈగలు, దోమలు ఇళ్లలోకి చొరబడుతున్నాయన్నారు. వాటి ద్వారా విష జ్వరాలు, వాంతులు, విరోచనాలతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ, మండల అధికారులు స్పందించి వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకునే విధంగా చేసి, మరుగుదొడ్డి లేని వారు నిర్మించుకునే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఇగురం రమేష్, సాలక్క, రాజక్క, ఇగురం జమున, సునత్కార్ మహేష్, కొండగొర్ల శంకర్, బిడ్డల ముసలయ్య పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

బజార్‌హత్నూర్ : సహకార సంఘాల అభివృద్ధే లక్ష్యంగా సహకార సిబ్బంది పనిచేయాలని డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘాన్ని ఆయన సందర్శించారు. ఇందులో భాగంగా సంఘం గిడ్డంగులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సూచించారు. ముందుగా డిసిసిబి చైర్మన్‌ను సంఘం సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకన్న, బోథ్ పిఎసిఎస్ చైర్మన్ ప్రశాంత్, సీఈఓ నారాయణగౌడ్ పాల్గొన్నారు.

సింగరేణి లాభాల్లో 32 శాతం బోనస్‌గా చెల్లింపు

జైపూర్: 2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో కార్మికులకు 32 శాతం బోనస్‌గా చెల్లించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2022-23 సంవత్సరంలో సింగరేణి సాధించిన రూ.2,220 కోట్లపై 32శాతం అంటే రూ.711 కోట్లు కార్మికులకు పంచనున్నారు. ఫలితంగా సింగరేణి కార్మికులు సగటున రూ.1.60 లక్షల చొప్పున లబ్ధి పొందనున్నట్లు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా సింగరేణి లాభాల్లో కార్మికులకు 32శాతం చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు.

పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్‌తోనే ఉంటాం

బోథ్: పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్‌లోనే ఉంటామని జెడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఆమె తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి చేరువై ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పనిచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ గెలుపుకు మండల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులందరం కృషి చేస్తామని తెలిపారు. ప్రతి నాయకుడు, కార్యకర్తలంతా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటారని తెలిపారు. ఎమ్మెల్యే పార్టీ మారే నిర్ణయం మీడియాలో రావటం వ్యక్తిగత నిర్ణయమని అన్నారు. విలేకరుల సమావేశంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యుడు తహెర్ బిన్ సలాం, బోథ్, సొనాల సర్పంచులు సురేందర్ యాదవ్, సదానందం, ఆత్మ చైర్మెన్ సుభాష్, గ్రంథాలయ డైరెక్టర్ రమణగౌడ్, యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, రఫీ పాల్గొన్నారు.

నిమజ్జనాలకు స్పాట్ కేటాయించలేదు : ఎస్ఐ

హాజీపూర్ : వినాయక నిమజ్జనాలకు మండలంలో ఎలాంటి ప్రదేశం కేటాయించలేదని ఎస్సై నరేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దండేపల్లి మండలం గూడెం వద్ద ఏర్పాట్లు చేశారని తెలిపారు. డీజేలకు అనుమతి లేదన్నారు. చిన్న పిల్లలను నిమజ్జనాలకు తీసుకుపోకుడదన్నారు. నిమజ్జనం చేసే సమయంలో ఏమైన ఇబ్బందులు తలెత్తితే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

నార్నూర్ : గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని సర్పంచ్ కైలేస్వరి సాగర్ అన్నారు. మంగళవారం బాబేఝరి గ్రామపంచాయతీ పరిధిలోని చిత్తగూడలో సూపర్‌వైజర్ చరణ్‌దాస్‌తో కలిసి ఇంటింటా తిరుగుతూ డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వ్యాధులు దరిచేరకుండా పారిశుధ్య పనులు చేపడుతున్నామని, మురుగు కాల్వల్లో స్ప్రే చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి విజయ్ ఉన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

ఇచ్చోడ : మండలంలోని సుభాష్‌నగర్ కాలనీలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మంగళవారం మధ్యాహ్నం పక్కా సమాచార మేరకు పోలీసులు సుభాష్‌నగర్ కాలనీలో పేకాట స్థావరంపై దాడి చేశారు. ఆ ప్రాంతంలో అనుమానితులను విచారించగా వారు పేకాట ఆడినట్లు నిర్ధారణ కావడంతో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.5210 స్వాధీనం చేసుకున్నారు. మండలానికి చెందిన నలుగురు, బజార్‌హత్నూర్ మండలానికి చెందిన ఒకరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్టు ఎస్సై తెలిపారు.

చదువుపై పోషకులకు అవగాహన

నార్నూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది ఉదయ్ కుమార్ గిరిజన గ్రామాల్లో పోషకులకు అవగాహన కల్పించారు. మంగళవారం గుండాల గ్రామపంచాయతి పరిధిలోని గ్రామాల్లో తిరుగుతూ కళాశాలకు గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులను ఇంట్లో ఉంచకుండా రోజూ కళాశాలకు పంపించాలని సూచించారు. ఆయన వెంట కళాశాల సిబ్బంది చెదల నరేష్ ఉన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో కేసీఆర్ విఫలం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



జెండావిష్కరణలో ప్రవీణ్‌కుమార్, పార్టీ నాయకులు

నవతెలంగాణ-చింతలమానేపల్లి

సిర్పూర్ ప్రాంతంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం నూతనంగా పార్టీ కార్యాలయం ప్రారంభించి మాట్లాడారు. రూ.15 కోట్లతో ప్రారంభించిన అర్కగూడ ప్రాజెక్టు 14 ఏండ్లు అయిపా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. దిందా, రన్వెల్లి, నాయకపుగూడ బ్రిడ్జిలను పూర్తిచేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. బారెగూడెంలో రోడ్లన్నీ అత్యంత అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. కొద్దిపాటి వర్షానికి రోడ్లన్నీ బురదమయమై చెరువులను తలపిస్తున్నాయన్నారు. బారెగూడెం-దరంపల్లి మధ్య వాగు పొంగితే రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలుగుతుందన్నారు. దరంపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మిస్తానన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హామీ అమలుకు నోచుకోలేదన్నారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచినప్పుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బినామీ కాంట్రాక్టర్లు మట్టి పోసి, లక్షల రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు. ఏండ్ల తరబడి పేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్, పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదన్నారు. ఎంపిడీవో కార్యాలయం ఎదుట 16 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు, ఆశా వర్కర్ల శిబిరాలను సందర్శించి సంఘీభావం ప్రటించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, టీచర్లకు రూ. 10 లక్షలు, మినీ టీచర్లకు రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లకు ప్రసూతి సెలవులు ఇవ్వకుండా ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని మండిపడ్డారు. ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలు ఆవిష్కరించిన అనంతరం పలువురికి కండువలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడాం గణపతి, జిల్లా అధ్యక్షులు మోర్ల గణపతి, సిడాం జ్యోతి, నవీన్, రాంప్రసాద్, నీలాగౌడ్ పాల్గొన్నారు.

జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి : సీపీఐ(ఎం)



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి

నవతెలంగాణ-చెన్నూర్

మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల్లో నెల రోజులుగా విష జ్వరాలు, డెంగ్యూతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వైద్యఆరోగ్య శాఖ స్పందించడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి రోగులను పరామర్శించి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాలు జ్వరాలతో బాధపడుతుంటే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు మాత్రం ఎన్నికల జ్వరం పట్టుకుందన్నారు. టికెట్లపై ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యంపై లేదని మండిపడ్డారు. సరైన వైద్యం అందక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోడంకి చందు, పట్టణ కార్యదర్శి ఎండి అవేశ్, కోటపల్లి మండల కార్యదర్శి కావేరి రవి, జక్కుల మారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, నాయకులు తుమ్మ రేణుక, సిడాం సమ్మక్క, భూదేవి, రాతిపల్లి నాగేష్, మనక్క, దాసరి సంధ్య, గడ్డం పోసక్క, కామెర సరిత, ఆస్మా బేగం, శ్రీనివాస్, రమ్య, రమాదేవి, సుందిళ్ల రాజేశ్వరి, జగన్నాథులు, మదనక్క, సిడాం బాపు, గిరెల్లి మదనక్క, లక్ష్మి, పోసు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ముంజం శ్రీనివాస్

నవతెలంగాణ - సిర్పూర్(టి)

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఆశా కార్యకర్తలు పని ఒత్తిడి తట్టుకొని నిత్యం సేవలందిస్తున్నారని తెలిపారు. కనీస వేతనం నిర్ణయించాలని ఆందోళన చేస్తుంటే నిర్లక్ష్యం వహిస్తూ అందరిని రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.18వేలు ఇచ్చేంతవరకు పోరాటం ఆపేదిలేదని, ప్రభుత్వం వెంటనే చర్చించి నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో ఆశా కార్యకర్తలు దేవతలని పొగిడిన పాలకులు కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తుంటే కనీసం స్పందన రాకపోవడంతో దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో కవిత, పద్మ శోభ, జయ, విజయలక్ష్మి, రాజమణి, లలిత, శైలజ, శ్యామల పాల్గొన్నారు.

లోకేశ్వరం : ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె మంగళవారం 2వ రోజుకు చేరుకుంది. పారితోషికం మా కొద్దు, కనీస వేతనం కావాలి అంటూ నినాదాలు చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా సేవలు అందించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

దహెగాం : ఆశాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆశావర్కర్ల యూనియన్(సీఐటీయూ) మండల అధ్యక్షురాలు శోభా అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మెలో భాగంగా రెండో రోజు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికం రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు ఈఎస్ఐ, పీఫ్, హెల్త్‌కార్డులు ఇవ్వాలన్నారు. వీటితో పాటు ప్రమాదబీమా, రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్ రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, ఆశాలకు ప్రమోషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించాలని, జాబ్ చార్టును విడుదల చేయాలన్నారు. ఆశాలకు కూడా ప్రసూతి సెలవులపైన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సుజాత, మమత, గీత, అనసూర్య, వనిత, రజిత, ఆద్య పాల్గొన్నారు.

కాసిపేట : మండల కేంద్రంలో ఆశావర్కర్లు చేస్తున్న సమ్మెకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ సంఘీభావం తెలిపారు. అనంతరం మండల కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం చెల్లించాలని, కరోనా సమయంలో వీరు చేసిన సేవలను గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.1000 ఇస్తే ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. 16 నెలల బకాయిలతో పాటు ప్రమాద భీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ షారుఖ్, సల్లూరి సమీల్, అజ్మీరా శ్రావణ్, జాడి మల్లేష్, దుర్గం ప్రవీణ్, తిరుపతి, వినీష్, నాగవత్, రాము, బన్న రవి, రాజ పాల్గొన్నారు.

ఆటోలో కూర్చొని ఓటుపై కలెక్టర్ అవగాహన

- ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదు
- పట్టణంలో అవగాహన ర్యాలీ



ఆటోలో కలెక్టర్‌తో పాటు శిక్షణ కలెక్టర్, అదనపు కలెక్టర్

ఆదిలాబాద్‌టౌన్ : ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటరు నమోదు, వినియోగంపై పట్టణంలో ఆటో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అభివృద్ధి రావాలి- ఓటు కావాలి అనే స్టిక్కర్‌ను కలెక్టర్ ఆటో డ్రైవర్లకు పంపిణీ చేసిన అనంతరం ఆటో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే ఆటోలో కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ సైతం కూర్చున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డబ్బు, మద్యం, ఇతర ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో వందశాతం పోలింగ్ నమోదయ్యేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వయోవృద్ధులు, వికలాంగులకు ఇంటివద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పెయింటింగ్, స్కిట్, కవిత, పాటల పోటీలు, సైకిల్, బైక్ ర్యాలీలు వంటి స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్త, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, జిల్లా యువజన సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్సీసీడబ్ల్యూ(ఐఎఫ్టీయూ)ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సిసిడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మానందం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 60ని అమలు చేసి రాష్ట్రంలోని అవుట్ సోర్సింగ్ కార్మికులకు 2021జులై 1 నుండి 30శాతం వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. కానీ సింగరేణిలో పనిచేసే అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయడం లేదని విమర్శించారు. అదేవిధంగా (జెబిసిసిఐ)లో అగ్రిమెంట్ అయిన హైపవర్ కమిటీ వేతనాలు సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచకుండా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. సింగరేణి పరిశ్రమను ఒక ఏటీఎంల వాడుకుంటూ సంస్థలో వచ్చిన లాభాలను కూడా కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించడం లేదని వాపోయారు. కాంట్రాక్ట్ కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇచ్చి సింగరేణి సంస్థ పెద్ద మొత్తంలో లాభాలు ఆర్జిస్తుందని, లాభాలను సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు కాంట్రాక్ట్ కార్మికుడి చనిపోతే ఆ కార్మికుని కుటుంబానికి కోల్ లిండియాలో 10వ అగ్రిమెంట్ ప్రకారంగా రూ.15లక్షలు చెల్లిస్తున్నారని, కానీ సింగరేణి యాజమాన్యం. ప్రమాదవశాత్తు కాంట్రాక్టు కార్మికుడు చనిపోతే యూనియన్ నాయకులు ఆందోళన చేస్తే తప్ప ఆ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాలు చెల్లించాలని, అప్పటివరకు కనీసం జీవో నం. 60ని అమలు చేయాలని, హైపర్ కమిటీ వేతనాలు సింగరేణిలోని అన్ని డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాంట్రాక్టు కార్మికులు బి యాదగిరి, ఎం శంకర్, బి అప్పారావు, ఎం కిరణ్, ఈశ్వర్ రావు, తిరుపతి, గురువులు, రాజన్న, బాపు, సురేష్, అప్పలరాజు, బక్కయ్య, రాజేందర్, రమేష్, కనకయ్య, కొమురయ్య పద్మ, సరోజన, రమ, హంస, మేరీ, గౌరమ్మ, సంతోష్ పాల్గొన్నారు.

పంట కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం(ఖరీఫ్) 2023-24 సీజన్‌లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 సీజన్ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్న దృష్ట్యా మార్కెట్ యార్డుల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, వారికి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. గ్రామపంచాయితీల వారీగా షెడ్యూల్‌ను రూపొందించాలని వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోళ్లకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్‌లు సమకూర్చాలని, తూకం యంత్రాలను పనితీరును పరిశీలించుకోవాలని తూనికలు కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రవాణా, పోలీస్, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అంతకుముందు ట్రేడర్స్ అసోసియేషన్ సభ్యులు వారి అభిప్రాయాలను సమావేశంలో వెల్లడించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఇంచార్జి డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, విద్యుత్, రవాణా, పోలీస్, ఇతర అధికారులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

ప్రజల్లో అవగాహన కల్పించి నేరాలు తగ్గించాలి



నవతెలంగాణ-తలమడుగు

నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించి తగ్గించాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలం మహారాష్ట్ర సరిహద్దున ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో ఆత్మహత్యలు అధికంగా ఉండడంతో ప్రజల్లో మమేకమై వారి మంచీచెడు తెలుసుకోవాలన్నారు. ఆత్మహత్యలకు పాల్పడకుండా మనోధైర్యం నింపేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్‌కొచ్చే వారి బాధలు తెలుసుకొని మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం స్టేషన్‌లో ఉన్న మోటార్ సైకిళ్లను పరిశీలించి, పెండింగ్ కేసులు ఉండకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్పీ వెంట రూరల్ సీఐ సైదారావు, ఎస్సై ధనశ్రీ, ఎస్ఐ సురేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి పాటుపాడుతా..

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని గట్టేపల్లి, దోడంధా, ఇంద్రవెల్లి, ముత్నూర్, ధన్నోర, శంకర్‌గూడ తదితర గ్రామాలలో పర్యటించారు. యువకులను, ప్రజలను కలుస్తూనే గణనాథులను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ప్రతి ఇంట్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం పక్క అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డోంగ్రె మారుతి, జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహ్మద్ అంజద్, వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్‌సింగ్, మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా జిలానీ బేగ్, సర్పంచ్ లఖన్, ఉప సర్పంచ్ టేహారే గణేష్, ఎంపీటీసీ భీంరావ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అరెల్లి రాందాస్, మాజీ సర్పంచ్ కొరెంగ సుంకట్రావ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మోహన్, నాయకులు నవాబ్‌బేగ్, శ్రీనివాస్, రోహిదాస్, చిత్రు పాల్గొన్నారు.

వినాయక పూజలో వెడ్మ బొజ్జు

నవతెలంగాణ-కడెం



మండలంలోని అంబారిపేట్ గ్రామంలో నిర్వహిస్తున్న వినాయకుడి పూజ కార్యక్రమంలో మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు కృషి చేయాలని సూచించారు. అనంతరం గణేష్ మండలి సభ్యులు వెడ్మ బొజ్జుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబారిపేట్ మున్నూరు కాపు గణేష్ మండలి సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

నవతెలంగాణ-సారంగాపూర్



మండలంలోని స్వర్ణ గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులతో పాటు రెండు వందల మంది మంగళవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ మైనార్టీలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, ఎంపిపి అట్ల మైపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ నారాయణరెడ్డి, ఎఎంసి చైర్మన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి భోజారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు మాధవ్‌రావు, నాయకులు రాజ్ మహ్మద్, రవీందర్‌రెడ్డి, మల్లేష్, రాంరెడ్డి పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీక

- నివాళులర్పించిన మంత్రి ఇంద్రకరకణ్‌రెడ్డి



నవతెలంగాణ-నిర్మల్

చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీకని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ చొరవతో నాటి పోరాట యోధులకు సముచిత గౌరవం దక్కుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీక అన్నారు. పీడిత ప్రజల కోసం ఎనలేని పోరాటం చేసిన మహిళ చాకలి ఐలమ్మ అని, ఆమె త్యాగం ఎంతో గొప్పదని కొనియాడారు. అలాంటి వీరనారి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో రజకుల కృషి ఎనలేనిదని, వారి వృత్తి గౌరవ ప్రదమైనదని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రజకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ధోబీఘాట్లే కాకుండా లాండ్రీ దుకాణాలు, నాయీ బ్రహ్మణులకు క్షౌర శాలలకు ఉచిత కరెంట్ అందజేస్తున్నామని తెలిపారు. అంతకు ముందు మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌టౌన్ : రజాకర్ల ఆగడాలపై తెగించి పోరాడిన ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని హక్కులను సాధించుకోవాలని తిమ్మాపూర్ శాఖ రజక సంఘం నాయకుడు సిరిగారపు లింగన్న అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ జయంతిని వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఐలమ్మ చేసిన పోరాటం ఎనలేనిదన్నారు. ఆమె చరిత్రను భావితరాలకు అంధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు అక్కపెల్లి శేఖర్, రాకేష్, శ్రీనివాస్, లక్ష్మీ, సిరిగారపు రాజు, జ్యోతి పాల్గొన్నారు.

బాసర : మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం గ్రామస్తులు, రజక సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గణేష్ నగర్ కాలనీ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి సర్పంచ్ లక్ష్మణరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నర్సింగరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్‌రావు, మాజీ సర్పంచ్ రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళగా చాకలి ఐలమ్మ చూపించిన తెగువ మరువలేనిదని అన్నారు. తెలంగాణ సమాజం ఐలమ్మను ఎప్పుడు మరిచిపోదన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు సాయినాథ్, నగేష్, చంద్రమోహన్, అశోక్, గంగాధర్, రవి, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : చిట్యాల ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహానికి మంగళవారం రజక సంఘం సభ్యులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘాల పోరాట సమితి సభ్యులు సుంకెట పోశెట్టి మాట్లాడుతూ నిజాం నిరంకుశ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా, రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించిన ఐలమ్మ త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. రజకులందరూ ఐకమత్యంతో తెలంగాణ ప్రభుత్వం రజకులకు ప్రత్యేకంగా అందిచే పథకాలను పోరాడి సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ పాల్దె అక్షరా అనిల్, గ్రామసర్పంచ్ జంగం విరేష్ కుమార్, నాయకులు దొడ్డికింది ముత్యంరెడ్డి, కొప్పుల శ్రీనివాస్, పీసరి శైలేశ్వర్, రజక సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సకాపురం లక్ష్మణ్, గౌరీలక్ష్మణ్, అరుగుల రమణ, శ్యాం, రాజు, చిన్నోల్ల సాయి, భూమేశ్, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

లోకేశ్వరం : మండల రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. చిట్యాల ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా వారి త్యాగాలను పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. నాటి కాలంలోనే తన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామికవాది అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. నాటి వారి స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ అనంతర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం గ్రామ రజక సంఘం సభ్యులు భోజరాం, లస్మన్న, భూమన్న, ముత్యం, లింగన్న కృష్ణ, సాయిలు, గంగాధర్, శ్రీనివాస్, హరీష్, గజ్జరాం పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు సర్పంచ్ ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి, వీరవనిత అని కొనియాడారు. తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక, ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, తిరుపతి, రవి పాల్గొన్నారు.







రాష్ట్రం ఏర్పాటుతోనే ఆలయాలకు మహర్దశ : మంత్రి అల్లోల



నవతెలంగాణ-సారంగాపూర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే ఆలయాలకు మహర్దశ వచ్చిందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం, పెద్దమ్మ తల్లి దేవాలయం, విఠలేశ్వరస్వామి ఆలయాల నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆలయాల నిర్మాణానికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 900 ఆలయాలు నిర్మించినట్టు తెలిపారు. ధూపదీప నైవేద్యం కింద రూ. 6వేల నుంచి 10వేలకు పెంచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జీ అల్లోల మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అట్లా మహిపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ నారాయణరెడ్డి, ఎఎంసీ చైర్‌పర్సన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, చిలుక రమణ, మాజీ చైర్మెన్‌లు రాజ్ మహమ్మద్, రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవ్‌రావు, గ్రామ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, ఎంపీటీసీ పద్మ వీరయ్య, పద్మశాలి సంఘం, ముదిరాజ్ సంఘం, మేరు సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని ధర్మపురి రజినేష్ అనే రైతు సమీకృత వ్యవసాయం సాగు చేస్తున్నాడు. దీంతో మంగళవారం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సంబంధిత రైతు సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా రైతు పండించిన పంటలను పరిశీలించి, పలు వివరాలను రైతుకు అడిగి తెలుసుకున్నారు. రైతు తన 25 ఎకరాల వ్యవసాయ చేనులో రెండు ఫిష్ పండ్‌లు, 15 ఎకరాల సోయా పంట, ఐదు ఎకరాలు పామ్ ఆయిల్ వాటి మధ్యలో అంతర్గత పంటగా బంతిపూలు సోయా సాగు చేస్తున్నాడు. అలాగే మిర్చి, కంది, బెండ, బీర, నిమ్మ, తదితర పంటలను సాగు చేస్తున్నాడు. అయితే కలెక్టర్ పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో ఇద్దరు రైతులను సమీకృత వ్యవసాయం సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని రైతు పండించిన పంటలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు తనకున్న వ్యవసాయ భూమిలో వివిధ రకాల పంటలను సాగు చేయడం వలన రైతుకు లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ముధోల్‌లోని తహసీల్దార్ కార్యాలయం సందర్శించి పలు వివరాలను తహసీల్దార్ అతికొద్దీన్, ఆర్ఐ నారాయణలకు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వచ్చిన కలెక్టర్‌కు అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వీణ, ఏఓ అజ్మీర భాస్కర్, ఏఈఓలు ప్రవీణ్, విలాస్, సీరాజ్, రుషికేష్, శ్రీనివాస్‌తో పాటు రైతులు ఉన్నారు.

భైంసాలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

- వేడుకలకు భారీ పోలీసు బందోబస్తు



నవతెలంగాణ-భైంసా

సమస్యాత్మక ప్రాంతమైన భైంసా పట్టణంలో మంగళవారం గణేష్ నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాలను తిలకించడానికి నియోజకవర్గంలోని పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద మొత్తంలో తరలివచ్చారు. ఉదయం వేళ భైంసాలోని గణేష్‌నగర్‌లో నిమజ్జనోత్సవాన్ని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించారు. వీరితో పాటు వేడుకల్లో ఎస్పీ, ఏఎస్పీ కాంత్‌లాల్ పాటిల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామారావు పటేల్, మోహన్‌రావు పటేల్, జిల్లా అధ్యక్షురాలు రమాదేవితో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం గడ్డెన్న వాగు ప్రాజెక్టు వద్దకు వెళ్లి గణనాథుల నిమజ్జనోత్సవం ప్రారంభించారు. వర్షంతో కొంత ఆటంకం కలిగిన మధ్యాహ్నం నుంచి నిమజ్జనం శోభయాత్ర డీజె సౌండ్ సిస్టంల మధ్య, మహిళలు చిన్నారుల కోలాటాలతో, యువకుల నృత్యాలతోసాగింది. పలు సంఘాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానంతో పాటు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉత్సవాల సందర్భంగా జన జాతర అగు పడింది. పంజేష చౌక్ ప్రాంతం వద్ద భారీ బందోబస్తు చేపట్టారు. మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో గడ్డెన్న వాగు ప్రాజెక్టు వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేశారు. ఉత్సవ కమిటీ పండుగ ప్రశాంతంగా జరిగేందుకు దినమంతా ప్రతి గణనాథుని మండపం వద్ద తిరిగారు. రాత్రి వరకు నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ, నలుగురు డీఎస్పీలు, 15 మంది సీఐలు, 45 మంది ఎస్సైలు, 575మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

కుభీర్ : మండలంలోని పార్డి(బి) గ్రామంతో పాటు జుమ్డ, చోండి, రాజురా, సొనారి, పల్సి, గోడపూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం గణనాథులు నిమజ్జన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిమజ్జనోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలను తయారు చేసి వివిధ రంగులతో విద్యుత్ దీపాలతో అలంకరణతో వాహనాలను ముస్తాబు చేశారు. అనంతరం రథంలో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి గ్రామాల్లోని ప్రధాన విధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఎస్సై ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును చేపట్టారు. అనంతరం గణేష్ విగ్రహాలు వెళ్లే శోభాయాత్ర మార్గాలను పరిశీలించారు. దీంతో కర్ర వినాయకుడి వద్ద 9రోజులు పూజలు చేసిన లడ్డు, కండువా కాపీ, పెన్ను, పలక బలపం వంటి తదితర వస్తువులు వేలం పాట వేశారు. ఈవేలం పాటలో లడ్డును నంద్యా మురళి రూ.11 వేలు దక్కించుకున్నారు. ఆయనకు గణేష్ మందిర్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. అదే విధంగా స్థానిక సర్పంచ్ తూము పుష్పాలత రాజేశ్వర్, ఎస్సై షరీఫ్‌ను సన్మానించారు. నిమజ్జనం వేడుకలో భక్తులకు, గ్రామస్తులకు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉచిత హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షల శిబిరం



నవతెలంగాణ-కడెం

ఎయిడ్స్ రహిత సమాజం మన లక్ష్యం కావాలని ఖానాపూర్ ఐసీటీసీ కౌన్సిలర్ రామచందర్, ష్యూర్ ఎన్జీఓ మల్లికార్జున్ అన్నారు. మంగళవారం ఖానాపూర్ ఐసీటీసీ, ష్యూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో మండలంలోని అంబారిపేట్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత హెచ్ఐవీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ మహ్మద్ సాజీద్ అలీతో పాటు ఆయన బృందం సుమారు గ్రామానికి చెందిన150 మందికి ఇంటింటికి తిరుగుతూ వైద్య పరీక్షలు నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెచ్ఐవీ టెస్ట్ చేసుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎయిడ్స్ పట్ల అవగాహన అవసరమని భయపడాల్సిన పనిలేదన్నారు. ఆధునాతన చికిత్స అందుబాటులో ఉందని వైద్యుల సూచన సలహాల మేరకు మందులు, ఆహారం తీసుకోవడం వలన దీర్ఘకాల జీవితాన్ని పొందవచ్చని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇందులో భాగ్యస్వామ్యమై ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పుల లక్ష్మి లచ్చన్న, ఉపసర్పంచ్ కొండవేని ఎల్లయ్య గ్రామపంచాయతీ సిబ్బంది మహేష్, శ్యామల, సుజాత, ష్యూర్ ఎన్జీఓ సిబ్బంది పి.రాజు, భాగ్య, సవిత, అనిత పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-లోకేశ్వరం



మండల కేంద్రంలోని బిలోలి గ్రామంలో మంగళవారం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఉమ్మడి ఆదిలాబాద్ జెడ్పీ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పంచాయతీ భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రం సౌభాగ్యంగా ఉంటుందని గ్రామంలో అన్ని మౌలిక వసతులు సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీలు, సామాజిక భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, చెరువు కట్టల మరమ్మత్తులు, ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో గ్రామాల రూపురేఖలు మారాయని, అన్ని గ్రామాలు గణనీయమైన అభివృద్ధి సాధించాయని, అధికారుల సహకారం, ప్రజల ఆశీర్వాదంతోనే అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలిత భోజన్న, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, స్థానిక సర్పంచ్ నర్సింగ్‌రావు, ఎంపీటీసీ విజయ సాయిరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్‌రావు, పిప్రి ఎంపీటీసీ రాణి అనిల్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, స్థానిక వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు, పీఆర్ఏ రఘువంశీ పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు అందించాలి

- డీఆర్డీఓ విజయలక్ష్మి
- కూలీలకు పని కల్పించడంలో సిబ్బంది విఫలం
- సెక్రటరీ రాజేశ్వరిపై ఆగ్రహం



నవతెలంగాణ-దస్తురాబాద్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా రెండో విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు. దీనికి డీఆర్డీఓ విజయలక్ష్మి హాజరైయ్యారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి 13 గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనుల గురించి, లోపాలను, ఐదు రోజులపాటు సామాజిక తనిఖీ చేసి, ప్రజా వేదికలో ప్రస్తావించారు. ఇందులో భాగంగా రేవోజిపేట, బుట్టాపూర్, మల్లాపూర్, గుడిసిరియాల, పెరిక పల్లి, దేవునిగూడెం, ఆకొండపేట్, భూత్కూర్ గ్రామ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులలో వంద రోజులు పూర్తయిన వ్యక్తులకు జాబ్‌కార్డు కార్డు ఇవ్వకపోవడం, కూలీల సంతకాలు తీసుకోకపోవడం ఇలాంటి సమస్యలు తలెత్తాయి. కాగా మున్యాల గ్రామపంచాయతీలో పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి తన ఇస్టారీతిన వ్యవహరించినట్లు తనిఖీ బృందం తెలియజేశారు. ఇందులో భాగంగా పెద్దూరు గ్రామానికి చెందిన తలారి రాజలింగం చనిపోయినప్పటికీ అతనికి 82 పని దినములు కల్పించి, రూ.20వేల 90 చెల్లించినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. అంతేకాకుండా ఆశా వర్కర్‌కు 122 రోజులు పని దినములు కల్పించి రూ.20వేల 600 చెల్లించినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. అనంతరం డీఆర్డీఓ విజయలక్ష్మి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జాబ్ కార్డును ఇవ్వాలని అన్నారు. గ్రామపంచాయతీలో సెక్రటరీ వ్యవస్థ కీలకమైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. సెక్రటరీల పనితీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 30 రోజులలో పనితీరును మార్చుకున్నట్లయితే సంబంధిత ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ, టీఏ, సెక్రటరీలపై చర్యలు తప్పవని ప్రజా వేదికగా హెచ్చరించారు. అనంతరం రెండో సామాజిక తనిఖీలు భాగంగా రూ.57వేల రికవరీ, రూ.9వేల పెనాల్టీ వేసినట్లు తెలిపారు. వారి వెంట ఎంపీపీ సింగారి కిసాన్, వైస్ ఎంపీపీ రాజు నాయక్, రైతు మండల అధ్యక్షులు సంతోష్, జెడ్పీటీసీ శారదా, ఎంపీడీఓ భాస్కర్ రెడ్డి, ఎంపీఓ అనిల్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జల్సాల కోసం దొంగతనం, సొంత కుటుంబీకుల ఇంట్లో చోరీ

- 48 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు
- నిందితుడు అరెస్ట్, జైలుకు తరలింపు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన చోరీ సంఘటనలో 48 గంటల్లో నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్టు డీఎస్పీ గంగారెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన హలిమా బేగం భర్త దుబాయ్ వెళ్లగా తాను ఇంటి వద్ద పిల్లలతో ఉంటుంది. ఇదే నెల 22న హలిమాబేగం తన తమ్ముడు ఫరీద్ ఇంట్లో శుభాకార్యం ఉండటంతో ముఠాపూర్ గ్రామానికి వెళ్లింది. మరుసటి రోజు ఇంటికి వచ్చి చూడగా తన ఇంట్లో గల బీరువా పగలగొట్టబడి ఉండి అందులోని నాలుగు తులాల బంగారు ఆభరణాలు, నగదు రూ.75వేలు గుర్తు తెలియని వ్యక్తులచే దొంగలించబడి ఉంది. అదే రోజు చోరీ విషయం గూర్చి హలిమాబేగం లక్ష్మణచాంద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సోన్ సీఐ నవీన్ కుమార్ సూచనల మేరకు లక్ష్మణచాంద ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలం వద్దకు చేరుకొని, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సోమవారం లక్ష్మణచాంద ఎస్సై శ్రీకాంత్, సిబ్బందితో బాబాపూర్ నుంచి న్యాలింగంపెల్లి వెళ్లు దారిలో ఉండగా, బైక్‌పైన అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అట్టి వ్యక్తి పేరు అల్లాఉద్దీన్ తండ్రి పేరు నసీరుద్దిన్, బాబాపూర్ గ్రామమని తెలిపి మూడురోజుల క్రితం తన ఇంటి ప్రక్కన గల తన బాబాయి బషీర్ ఇంట్లో ఎవరు లేనిది చూసి అర్ధరాత్రి సమయంలో తాళం పగలగొట్టి బీరువాలో నుంచి నగదు, బంగారు నగలు దొంగతనం చేసినానని ఒప్పుకున్నాడు. నిందితున్ని అరెస్ట్ చేసి అతని దగ్గర నుంచి 4 తులాల బంగారు ఆభరణాలు, రూ.75 వేల నగదు, దొంగతనం చేయడానికి ఉపయోగించిన ఇనుప పాన, హోండా ఏక్స్ బ్లేడ్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచి, జైలుకు పంపినట్టు తెలిపారు. కేసును త్వరితగతిన ఛేధించిన సోన్ సీఐ నవీన్ కుమార్, లక్ష్మణచాంద ఎస్సై శ్రీకాంత్, పోలీస్ కానిస్టేబుళ్లు సునీల్, కిరణ్, గణేష్, దిలీప్‌లను ఎస్పీ ప్రవీణ్ కుమార్, డీఎస్పీ గంగారెడ్డి అభినందించారు.

వరి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-ఖానాపూర్



వరి పంటకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి ఆసం రవి అన్నారు. మంగళవారం మండలంలోని రంగపేట్, బీర్నంది గ్రామాలలో పర్యటించి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణంలో తేమ పెరిగి పంటలపై చీడ పీడల ఉధృతి అధికంగా ఉందన్నారు. ప్రస్తుతం మండల పరిధిలో వరిలో ఆకు ముడత, కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉందని తెలిపారు. అలాగే ప్రస్తుతం గాలిలో తేమ శాతం అధికంగా ఉన్నందున రానున్న రోజుల్లో మానిపండు తెగులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. వీటి నియంత్రణకు ఒక స్ప్రే పంపుకు 16 గ్రాముల ఇమా మేక్టిన్ బెంజోయేట్‌తో పాటు 40 గ్రాముల సాఫ్ పౌడరు, 50 గ్రాముల స్వర్ణఫల్ మందులు కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
బుధవారం | సెప్టెంబర్ 27, 2023 | www.navatelangana.com

పేద ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-దహెగాం



పేద ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని చిన్న తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ ఇందూరి భూమయ్య అన్నారు. సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోని భీమిని మండలం చిన్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దుర్గం పార్వతికి సీఎం రిలీఫ్ ఫండ్ రూ.28 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పీటీసీ తాళ్లపెల్లి శ్రీరామారావు, ఎంపీపీ కంబగోని సులోచన ఆదేశాల మేరకు చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకాంత్, నాయకులు సోమిశెట్టి విఘ్నేష్, సంతోష్ పాల్గొన్నారు.

సిర్పూర్ రైల్వేస్టేషన్‌లో రైళ్లకు ఆల్టింగ్ ఇవ్వాలి

నవతెలంగాణ - సిర్పూర్(టి)



సికింద్రాబాద్ నుండి బల్లార్షా వరకు మూడో లైన్ పనులు నిర్వహిస్తున్న క్రమంలో సిర్పూర్ రైల్వేస్టేషన్‌కు మూడో లైన్ ప్రారంభించడానికి వచ్చిన రైల్వే డీఆర్ఎం బంతేష్‌కుమార్ జైన్‌కు ఇక్కడ ఎక్స్‌ప్రెస్‌లు, మరికొన్ని రైళ్లను ఆల్టింగ్ ఇవ్వాలని ప్రజా ప్రతినిధులు, ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో రైళ్ల ఆల్టింగ్ ఇవ్వడానికి సానుకూలంగా స్పందించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎంపీటీసీ సోహెల్ హైమద్, నాయకులు తుకారాం, వార్డుసభ్యులు ఇఫ్తత్ హుస్సేన్, నాయకులు ఉమాజీ ఉన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం



నవతెలంగాణ - కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ నుంచి ఆసిఫాబాద్‌కు మరమ్మతుల నిమిత్తం బయలుదేరుతున్న ఆర్టీసీ బస్సుకు మంగళవారం తృటిలో ప్రమాదం తప్పింది. పట్టణంలోని చెక్‌పోస్టు వద్దకు బస్సు రాగానే ఆ బస్సు స్టీరింగ్ వైరు ప్రమాదవశాత్తు తెగింది. దీంతో బస్సు నిలిచి పోగా, అదే సమయంలో ఎదురుగా వస్తున్న అంబులెన్స్‌ను ఢీ కొట్టింది. బస్సులో ప్రయాణికులు, అంబులెన్సులో రోగులు లేకపోవడంతో అంబులెన్సు ముందు భాగం స్వల్పంగా ధ్వంసమైంది. డ్రైవర్లకు ఎలాంటి గాయాలు కాలేదు.

అంటు వ్యాధుల పట్ల అవగాహన

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని ఖైరిత్ గ్రామంలో మంగళవారం అంటువ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెచ్‌ఈఓ రవిదాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ దోమల పిచికారి చేశామన్నారు. గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించి జ్వరాలతో బాధపడుతున్న ఆరుగురి రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు రాకుండా అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునంద, ఆశావర్కర్ భీమక్క, స్థానికులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

నవతెలంగాణ - కాగజ్‌నగర్

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. 21 మందిని పరీక్షించగా 11మందికి ఆపరేషన్ అవసరమని, వారికి విడతల వారీగా ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహిస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాల్వాయి హరీష్ తెలిపారు. కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి తమవంతు కృషి చేయాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండలంలోని ఆరెగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోన్నతిపై గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పర్ష చంద్రశేఖర్ మంగళవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. అనంతరం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రవి శంకర్, ఎస్ రవి, బి అనిత, నీలిమ, రమేష్, శారద, రాజేశం, మీర్ హష్మీ, అనుష, స్వరూపరాణి పాల్గొన్నారు.

లబ్ధిదారులు ఈకేవైసీ చేసుకోవాలి

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని నవాతి గ్రామపంచాయతీలో గల రేషన్‌కార్డు లబ్ధిదారులు ప్రతి ఒక్కరు రేషన్ దుకాణాల్లో తమ కుటుంబసభ్యుల వివరాలను ఈకేవైసీ చేసుకోవాలని సర్పంచ్ గొర్కటె దేవ్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేషన్‌కార్డు కలిగిన వారు తప్పకుండా ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు.

ప్రశాంత నిమజ్జనానికి ప్రజలు సహకరించాలి



నవతెలంగాణ - కాగజ్‌నగర్

గణేష్ నవరాత్రుల సందర్భంగా జరగనున్న గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ తెలిపారు. పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం టౌన్ సీఐ బుద్దే స్వామి ఆధ్వర్యంలో గణపతి మండపాల నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, అన్ని వర్గాల ప్రజలు సామరస్యంతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, పోలీసులకు సహకరించాలన్నారు. డీజేలకు అనుమతులు లేవని, నిమజ్జనంలో యువకులు మద్యం సేవించకుండా చూసుకునే బాధ్యత మండపాల నిర్వాహకులపై ఉందని సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో గజ ఈతగాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.అంజయ్య మాట్లాడుతూ పెద్దవాగు వద్ద నిమజ్జనానికి కావలసిన రహదారి, క్రేన్ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యుత్ శాఖ డీఈ రాజశేఖర్‌రావు మాట్లాడుతూ పెద్దవాగు వద్ద విద్యుత్ దీపాలు, జనరేటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కళ్యాణ్, శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ఎస్.అంజయ్య, విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాస్, ఏఈలు కమలాకర్, జగన్, కౌన్సిలర్లు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యా భారతిలో గణపతి హోమం

నవతెలంగాణ-తాండూర్

లోకకళ్యాణార్థం విద్యా భారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో గణపతి హోమాన్ని నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ శరత్ కుమార్ దంపతులు మంగళవారం హోమం నిర్వహించగా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మాదారంలోని లక్ష్మీ గణపతి మండపాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు ఎంపీపీ ప్రణయ్ కుమార్, జడ్పీటీసీ బానయ్య, కోఆప్షన్ సభ్యులు రహమత్ ఖాన్, చౌటపల్లి సర్పంచ్ చీమల శంకర్, మాజీ సర్పంచ్, మహిళ నాయకురాలు సల్వాజి ఉమారాణి పాల్గొన్నారు.

మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత ఐలమ్మ

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పెత్తందార్ల దోపిడితనానికి అడ్డు నిలిచి తెలంగాణ తెగువతో మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్, అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వీరవనిత చాకలి ఐలమ్మని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత అధికారికంగా ఆమె జయంతి వేడుకలు నిర్వహించి సరైన గౌరవం ఇస్తున్నామన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో వచ్చే జయంతి వేడుకల నాటికి రజకులకు సంఘ భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లాలోని రజకుల తమ సమస్యల పట్ల వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిణి రమాదేవి, ఎంపీపీలు మల్లికార్జున్, సౌందర్య, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : రజకుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని ద్వారకానగర్ ధోబీఘాట్ ఆవరణలో ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక సంఘం భవన నిర్మాణం కోసం రూ. 25 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, బీసీ, ఎంబీసీల అభివృద్ధి, సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కులవృత్తుల వారికి రూ. లక్ష సాయం అందజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బొద్దున విద్యావతి, రజక సంఘం అధ్యక్షుడు జంగాలపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి కరుణాకర్, కమిటీ సభ్యులు సీహెచ్ కనకయ్య, ఎల్లయ్య, నంబయ్య, జంగాలపల్లి వెంకటేష్, శ్రీనివాస్, చంద్రయ్య, పెంటయ్య, రాజు, లచ్చయ్య, కుమార్, సాయి పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ఐలమ్మ జీవితం నుండి నేటి బహుజన సమాజం ఎంతో స్ఫూర్తిని పొందాలన్నారు. తెలంగాణలో దొర, భూస్వాముల ఆధిపత్యాన్ని ధిక్కరించిన వీరవనిత ఐలమ్మ అని అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీని దొరల పాలనను గద్దెదించుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ దూడపాక నరేష్, జిల్లా కార్యదర్శి నక్క మనోహర్, పట్టణ ఉపాధ్యక్షులు తన్నీరు పోషం, మహిళా నాయకురాలు వరలక్ష్మీ, శైలజ, షబ్బీర్, శ్రీనివాస్, విజయ్, శోభన్, అమాన్, సుధాకర్, సల్మాన్, కరీం, వసంత్ రావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ కార్యాలయంలో..

పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ యువత చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకై పనిచేయాలన్నారు. నిజాం సర్కార్‌తో పోరాడి భూస్వాముల వద్దనున్న భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిన ఘనత ఐలమ్మదన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం



నవతెలంగాణ-జైనూర్

ప్రత్యేక తెలంగాణలో పేద ప్రజలు, వృద్ధులు, దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నూతనంగా మంజూరైన 21 మందికి పెన్షన్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో పేద ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులకు పెన్షన్‌లు అందించి ఆర్థికంగా సాయం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలకు ఏం చేశారని ఎన్నికలకు సిద్ధమవుతున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, జిల్లా జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబూతాలిబ్ ఎంపీపీ కుమ్ర తిరుమల, మండల పార్టీ అధ్యక్షుడు ఇంతియాజ్‌లాల, కోఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్‌ఖాన్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్, జైనూర్ ఎంపీటీసీ(2) బీబీనూర్, సర్పంచ్‌లు మడావి భీంరావు, జాదవ్ సోమినిబాయి, మెస్రం పార్వతి లక్ష్మణ్, కినక రాంషావ్, కుమ్ర కేశవరావు, కనక ప్రతిభ వెంకటేశ్, ఆత్రం సయ్యాజీ, ఎంపీటీసీ కుమ్ర భగవంత్‌రావు, ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అజ్జులాల పాల్గొన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వద్దు.....

రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా రైతుల ఖాతాల్లో జమచేసిన డబ్బులు రుణాలు బకాయి క్రింద కోత విధించడం సరైన పద్ధతి కాదని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ గోపాలకృష్ణతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చిన డబ్బులను బ్యాంకర్లు కోత విధిస్తున్నారని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు ఎలాంటి కలుగకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు వచ్చిన రుణాలను వివరాలను వ్యవసాయ శాఖ అధికారుల వద్ద నుండి తీసుకొని సర్పంచ్‌లకు, ఎంపీటీసీలు అందించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలకేంద్రంలోని గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, ఉషేగావ్ ఎంపీటీసీ కుమ్ర భగవంత్‌రావు, జైనూర్ ఎంపీటీసీ బీబీనూర్, సర్పంచ్‌లు కనక రాంషావ్, కుమ్ర కేశవరావు, ఆత్రం సయ్యాజీ, జాదవ్ సోమినిబాయి, నాయకులు అజ్జులాల, దేవిదాస్, సమీర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనాలివ్వాలి

నవతెలంగాణ - సిర్పూర్(టి)

అంగన్‌వాడీలకు కనీస వేతనాలివ్వాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.త్రివేణి డిమాండ్ చేశారు. సమ్మె 16వ రోజుకు చేరుకున్న సందర్భంగా సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. 16 రోజులుగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని, పైగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు అధికారుల ద్వారా ఫోన్‌లు చేయించి భయభ్రాంతులకు గురిచేసి సమ్మె విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై అధికారుల వేధింపులు ఆపాలని, ఏండ్ల తరబడి చిన్నారులకు సేవ చేస్తున్న అంగన్‌వాడీలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఉమాదేవి, అర్చన, విమల, సాదిక్ ఉన్నీసబేగం, సంధ్య, జ్యోతి పాల్గొన్నారు.

తలమడుగు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలు తీర్చాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యాప్త అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దహెగాం : బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకుంటామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా నాయకురాలు వజ్రమ్మ అన్నారు. గత 16 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలో రాసిన విధంగా శాంతియుతంగా హక్కుల సాధనకై వివిధ రకాలుగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. హక్కుల సాధన కోసం ఎంతాటి పోరాటానికైన తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం మానవహారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జయ, లక్ష్మీ, మమత, రూప, ఈశ్వరీ పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : తమ డిమాండ్ల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న నిరసన దీక్ష 16వ రోజు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ అధ్యక్షతన జనకాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీల సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ ముట్టడి కార్యక్రమం చేపట్టిన అంగన్‌వాడీలను తొలగిస్తామని బెదిరించడం సరైన విధానం కాదన్నారు. ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ వనిత, ధనలక్ష్మి, మంజుల, భార్గవి, రమ, పద్మ, సునీత, సులోచన పాల్గొన్నారు.

జైనూర్ : క్షేత్రస్థాయిలో గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ ఎన్నో సేవలందిస్తున్న అంగన్‌వాడీ, ఆశావర్కర్లకు ఉద్యోగభద్రత కల్పించాలని అంగన్‌వాడీల సంఘం మండల అధ్యక్షురాలు మెస్రం కమలాబాయి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గత 16 రోజుల నుండి చేస్తున్న సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు.

ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేసుకోవాలి

నవతెలంగాణ-కౌటాల

బ్యాంకు ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ ప్రసాద్ అన్నారు. మంగళవారం ముత్తంపేట రైతువేదికలో ముత్తంపేట గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీజీబీ జీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు కొత్తగా ప్రవేశపెట్టిన మహిళా ముద్రయోజన పథకం క్రింద చేతి వృత్తి పనులు చేసుకోవడానికి మహిళా సంఘం సభ్యులై ఉండి మూడు పర్యాయాలు రుణాన్ని సక్రమంగా చెల్లించిన వారికి ఒక్కొక్కరికి రూ.25 వేలు రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. చిరువ్యాపారులు చేసే మహిళా సంఘాల సభ్యుల కోసం రూ.25 వేల చొప్పున ముద్రరుణం తమ బ్యాంకు శాఖల ద్వారా మంజూరు చేస్తామన్నారు. వాహన ప్రమాదంలో చనిపోయిన నగరం కమల్ వారసులు శకుంతలకు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ రూ.20 లక్షలు, ప్రధానమంత్రి సురక్షా బీమాయోజన ఇన్సూరెన్స్ రూ.రెండు లక్షలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమాయోజన్ ఇన్సూరెన్స్ రూ.రెండు లక్షలు మొత్తం కలిపి రూ.24 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం మంచిర్యాల రీజినల్ మేనేజర్ మురళీ మనోహర్‌రావు మాట్లాడుతూ మహిళలకు తమ బ్యాంకులు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయని, అర్హతలను బట్టి మహిళా సంఘాలకు రూ.20 లక్షల వరకు రుణం అందజేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు వయసు గల వ్యక్తులు అటల్ పెన్షన్ యోజన పథకం ద్వారా పెన్షన్ సౌకర్యం ఉందన్నారు. పథఖాల వివరాలను బ్రాంచిలో తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌటాల తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నరసింహస్వామి, ముత్తంపేట అధికార శాఖ నిర్వహణ అధికారి అజయ్, ఏపీఎం వెంకటరమణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు కమలాబాయి, ఐకేపీ సీసీలు, వీఓఏలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

క్రీడలు విద్యార్థుల మానసిక అభివృద్ధికి తోడ్పడతాయి

- జిల్లా విద్యాధికారి అశోక్
- జిల్లా స్థాయి నెట్‌బాల్, హాకీ, చెస్ ఎంపిక పోటీలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

క్రీడలు విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పడతాయని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్(పాఠశాల క్రీడా సమాఖ్య) జిల్లా స్థాయి చెస్, హాకీ, నెట్ బాల్ ఎంపిక పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి, విద్యా ఉద్యోగ అవకాశాలకు క్రీడలు చాలా అవసరమని అన్నారు. జిల్లాలో క్రీడాశక్తిని పెంచడానికి వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చిన్ననాటి నుండి ఆసక్తి పెరిగితే అది అలాగే కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల జోరు పెరిగిందని, దీంతో ఆటలవైపు విద్యార్థులు దృష్టి కేంద్రీకరించడం లేదన్నారు. క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచిన చూడాలన్నారు. జిల్లా ఎస్‌జీఎఫ్. సెక్రటరీ సాంబశివరావు మాట్లాడుతూ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నెట్ బాల్, హాకీ, చెస్ పోటీల్లో జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, జిల్లా క్రీడా అధికారి మీనారెడ్డి, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలిబిన్ అహ్మద్, నెట్ బాల్ సెక్రెటరీ, మోడల్ స్కూల్ పీడీ బి.తిరుపతి, పెటా అధ్యక్షుడు నరేందర్, కోచ్ హరీష్, యోగి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



నవతెలంగాణ-మందమర్రి

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆశాకార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఆశాలు చేపట్టిన సమ్మె మంగళవారం 2వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహానికి వినతిపత్రం అందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ వేతనం రూ.18వేలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడడంలో ముందు వరుసలో ఉన్న ఆశాలున్నారన్నారు. కానీ నేడు హక్కుల కోసం రోడ్లపై ధర్నాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కవిత, సబిత, లక్ష్మి, శ్యామల, రాధ, రూప మంజుల, స్వరూప పాల్గొన్నారు.

డార్ట్ గన్‌పై అటవీ అధికారులకు అవగాహన



నవతెలంగాణ-జన్నారం

ఆపదలో ఉన్న వన్యప్రాణులను రక్షించడంతో పాటు మత్తు ఇవ్వడం కోసం ఉపయోగించే డార్ట్ గన్, బ్లో పైప్‌పై మంగళవారం ఫారెస్ట్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. మధ్యప్రదేశ్‌లోని బయోహబ్ కంపెని డైరెక్టర్ జార్జ్ కురియన్ గన్ వినియోగం గురించి తెలియజేశారు. గ్రామాల్లోని చెరువులకు వచ్చే మొసళ్లు, పాములను రక్షించి అడవిలో వదలడం, విధి నిర్వహణలో అడవిలో అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి రక్షణపై వాడే పరికరాలను వినియోగించడంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీఓ మాధవరావు, ఎఫ్ఆర్ఓలు, ఎఫ్ఎస్ఓ, ఎఫ్బీఓలు పాల్గొన్నారు.

మూడు రోజుల పాటు స్విమ్మింగ్‌పూల్ బంద్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్‌ను మూడు రోజుల పాటు మూసివేస్తున్నట్టు స్విమ్మింగ్ కోచ్ కొమ్ము కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. తిరిగి శనివారం రోజు స్విమ్మింగ్ పూల్‌ను తెరవనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని సూచించారు.

శోభా యాత్రలో డీజేలకు అనుమతి లేదు



నవతెలంగాణ-మందమర్రి

శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. గణేష్ నిమజ్జన ప్రదేశాలను మంగళవారం ఎస్సై చంద్ర కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ మధ్యాహ్నం ఒంటి గంటలోపు నిమజ్జనానికి ఏర్పాట్లను ప్రారంభించాలని, శోభా యాత్రలో డీజేలకు అనుమతి లేదన్నారు. సమస్యలను సున్నితంగా నిర్వహకులు పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీసుల సూచనలను పాటిస్తు గణేష్ కమిటీ సభ్యులు సహకరించాలన్నారు.

ఫొటో ఎక్స్‌ఫో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్‌ఫో పోస్టర్ను ఆవిష్కరించారు. మందమర్రి ఫోటో భవన్‌లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అక్టోబర్ 6,7,8 తేదీ లలో హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్‌పో పోస్టర్‌ను జిల్లా అధ్యక్షులు నల్ల సతీష్, మందమర్రి పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ, పట్టణ ప్రధాన కార్యదర్శి మూలా అశోక్‌రెడ్డి, కోశాధికారి బద్రి సతీష్, ఉపాధ్యక్షుడు కామెర గణేష్, వలస మణిరాజ్, కామెర మహేందర్, ప్రచార కార్యదర్శులు సుజిత్, పవన్, సది, గౌరవ సలహాదారులు సత్యనారాయణ, తిరుపతి, సాయి, మంచిర్యాల టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, మంచిర్యాల పట్టణ కోశాధికారి గణేష్ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సంస్థలో మహిళ ఉద్యోగులు ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని జీఎం బి.సంజీవరెడ్డి అన్నారు. ప్రథమ చికిత్సపై శిక్షణ పూర్తి చేసుకున్న 24 మంది మహిళా ఉద్యోగులకు మంగళవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగులకు ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలన్నారు. అందులో భాగంగా శిక్షణా తరగతులను నిర్వహించామని తెలిపారు. శిక్షణ తరగతులు పూర్తి చేసుకుని పరీక్షలలో ఉత్తీర్ణులైన మహిళా ఉద్యోగులు సర్టిఫికెట్లు అందుకోవడం అభినందనీయమన్నారు. సింగరేణి సంస్థలో అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, మహిళలు తమ వ్యక్తిగత రక్షణ పరికరాలను ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం రఘు కుమార్, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, డీవై సీఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, వృత్తి శిక్షణా కేంద్రం ఎస్ఓఎం కల్లూరి వెంకట రామారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరేందుకు గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-కోటపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజానికాన్ని మోసం చేస్తుందని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని శేట్‌పల్లి గ్రామానికి వెళ్లిన అతనికి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. గ్రామస్తులు మూకుమ్మడిగా ఏకగ్రీవ తీర్మాణం చేసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన సమక్షంలో పలువురు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం ఆదర్శంగా తీసుకుంటుందని అన్నారు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను గెలిచిన వెంటనే అమలు చేస్తామని అన్నారు. చెన్నూర్ నియోజకవర్గం ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు సవాల్ విసిరారు. సెంట్రల్ లైటింగ్ పెట్టినంత మాత్రాన అభివృద్ధి కాదని చెన్నూరు పట్టణానికి అనుకొని ఉన్న గ్రామాలలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలని అన్నారు. బాల్క సుమన్ అభివృద్ధి చేశానని చెప్పుకునే చోటామోటా లీడర్లు చెన్నూర్ వాడవాడకు ఒక ఆటో అయిన తిప్పగలరా అని అన్నారు. బిఆర్ఎస్ ఏర్పడినప్పటి నుంచి అభివృద్ధి జరగలేదని అన్నారు. నియోజకవర్గ ప్రజల ధనాన్ని చెన్నూరు పట్టణంలో చెరువులకే పెట్టారని చెరువులో పునరుద్ధరణ పెద్ద స్కామని అన్నారు. కోటపల్లి మండలంలో రైతులు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల పంట నష్టం జరిగిన ఇప్పటివరకు మండల ప్రజానీకానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి హామీ ఇవ్వలేదని అన్నారు. వర్షాలు కురువకపోయినా బ్యాక్ వాటర్ వల్ల పంట నష్టం వాటిలితే అధికారులు రాజకీయ ప్రముఖులు ఎవరు స్పందించడం లేదని అన్నారు. ఇంతటి అసమర్థ పాలనను మండల ప్రజానీకం గమనిస్తుందని త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. మండల ప్రజానీకం ఎవరి నోట విన్న కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే తమ బతుకులు బాగుపడతాయని అనుకుంటున్నారని త్వరలోనే అధికారంలోకి వచ్చి రైతును రాజు చేసి తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతామని అన్నారు.

30న ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్షను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జన్నారం

ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేపట్టే ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్షను విజయవంతం చేయాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జక్కు భూమేష్, వర్తక సంఘం అధ్యక్షుడు బండారు మారుతి రాజులు కోరారు. మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు రేణిగుంట శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యుల కోసం వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనకై హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే సాధన దీక్షకు ఆర్య వైశ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కొత్త వేణుగోపాల్ గుప్తా వాసవి సేవల అధ్యక్షుడు శీల చంద్రశేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కొమురవెల్లి సందీప్, ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, సూదం సంతోష్, భాశెట్టి మనోహర్, జక్కు శ్రీనివాస్, గోలి వెంకటపతి రాజు, మాదంశెట్టి భూమేష్, లచ్చన్న, అరవిందు, గోలి శశి, సాయి, నిఖిల్ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఏర్పాటుతో ఉపాధి కరువు..!

జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజీ కొంత మంది కూలీలకు శాపంగా మారింది. హాజీపూర్ మండలం గుడిపేట్‌లో ఉద్యానవన శాఖకు సంబంధించిన 42 ఏకరాల నర్సరీ స్థలాన్ని ప్రభుత్వం కళాశాలకు కేటాయించింది. దీంతో నర్సరీలో 30 ఏండ్లుగా పనిచేస్తున్న పలువురు కూలీలు ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏప్రిల్ నెల నుంచి ఆ స్థలంలో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టడంతో నర్సరీలో పనిచేసే కూలీల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. కళాశాలతో పాటు ఆస్పత్రిని సైతం అక్కడే నిర్మిస్తే తమకు ఉపాధి లభిస్తోందని భావించిన కార్మికులకు నిరాశ మిగిలింది. ప్రభుత్వం, అధికారుల తప్పిదంవల్ల కళాశాలలో కాకుండా ఆస్పత్రిని మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్మించడంతో తాము ఉపాధి కోల్పోతున్నామని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలోనే ఆస్పత్రిని ఏర్పాటు చేస్తే తమకు ఉపాధి లభించేదని పేర్కొంటున్నారు. విద్యార్థులతో పాటు అనేక మందికి ప్రయోజకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

- అగమ్యగోచరంగా నర్సరీ కూలీలు
- పది నెలలుగా వేతనాల కోసం ఎదురు చూపులు
- 9 ఎకరాల్లో ఆస్పత్రిని నిర్మించాలని వేడుకోలు



ఉపాధి కోల్పోయిన ఉద్యానవన నర్సరీ కార్మికులుల

నవతెలంగాణ-హాజీపూర్

హాజీపూర్ మండలంలోని గుడిపేట్ గ్రామ శివారు 294,300 సర్వే నంబర్ లలో 42 ఎకరాల్లో గత 30 ఎండ్లుగా ఉద్యానవన శాఖకు సంబంధించిన నర్సరీ ఉండేది. ఆ స్థలంలో 33 ఎకరాల్లో ఇప్పుడు మెడికల్ కాలేజీ నిర్మాణం అవుతోంది. అందులో హార్టికల్చర్‌కు సంబంధించిన 600 మామిడి చెట్లు,100 సపోటా,30 ఆపిల్ బేర్, కర్రకు సంబంధించిన 8వేల సర్వి చెట్లు ఉండేవి. వాటిని సంరక్షించేందుకు ఒక వాచ్ మెన్, పదుల సంఖ్యలో కూలీలకు ఉపాధి దొరికేది. ఇప్పుడు మెడికల్ కాలేజీ నిర్మాణంతో ఆ చెట్లు పోయాయి. కూలీలకు ఉపాధి కరువయ్యింది. గతంలో చేసిన పని తాలూకు డబ్బులు కూడా రాకపోవడంతో కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏడాదిగా ఎదురుచూపులే

నర్సరీలో చెట్ల మధ్య తరచూ పిచ్చి మొక్కలు పెరుగుతుంటాయి. వీటిలో కలుపు తీసేందుకు ఉద్యానవన శాఖ అధికారులు గత ఏడాది నవంబర్ నెలలో అదే గ్రామానికి చెందిన 8 మంది కూలీలను నెలకు రూ.10 వేల చొప్పున ఇచ్చేందుకు పనిలో కుదుర్చుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 2 నెలల పాటు పని చేశారు. కానీ వేతనం మాత్రం ఇవ్వలేదు. అధికారుల చుట్టూ ప్రదిక్షనలు చేసి ఏడాది గడిచినా వారికి వేతనాలు అందలేదు. ఈ విషయమై ఉద్యానవణ శాఖ అధికారి సుప్రజను వివరణ కోరగా గ్రీన్ హౌస్ అర్గనైజేషన్ అనే స్వచ్ఛంద సంస్థ వారు కూలీలకు వేతనాలు చెల్లిస్తాం అన్నారు. మా పరిధిలో ఏమి లేదని సమాధానం ఇచ్చారు. దీంతో కూలీలు ఆందోళన చెందుతున్నారు. ముళ్ళ పొదల్లో రక్తాలు కారంగా కూడా పని చేసిన కానీ మా రెక్కల కష్టం దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత మెడికల్ కాలేజీ ముందు నిరసన వ్యక్తం చేశారు. మా డబ్బులు మాకు ఇవ్వని యెడల మెడికల్ కాలేజీ పనులు అడ్డుకుంటామని చెబుతున్నారు.

నర్సరీ స్థలంలో నిర్మిస్తే కూలీలకు ఉపాధి

నర్సరీ 42ఎకరాల్లో 33 ఎకరాల స్థలంలో మెడికల్ కాలేజీ నిర్మిస్తున్నారు. దానికి అనుబంధంగా ఉండే ఆస్పత్రి మాత్రం జిల్లా కేంద్రంలో నిర్మించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇంకా 9 ఎకరాల స్థలం మిగిలి ఉండగా అక్కడ నిర్మించకుండా వేరే చోట నిర్మించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఒకే చోట నిర్మించటంతో అందుబాటులో ఉండటమే కాకుండా స్థానికులకు ఉపాధి కూడా లభిస్తుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. నర్సరీ వున్నపుడు పదుల సంఖ్యలో కూలీలకు ఉపాధి లభించేది. ఇప్పుడు స్థానిక కూలీలకు ఉపాధి కోల్పోయి వారి కుటుంబాల పరిస్తితి ఆగమ్యగోచరంగా మారింది.

30 ఏండ్లుగా వాచ్‌మెన్ పని చేస్తున్న

దొమ్మటి శంకరయ్య, నర్సరీ వాచ్‌మెన్, గుడిపేట్



నేను నెలకు రూ.300 వేతనం నుంచి ఇప్పటికీ 30 ఎండ్లుగా వాచ్ మేన్ పనిచేస్తున్నాను. మొన్నటి వరకు చివరి జీతంగా నెలకు రూ.8 వేలు ఇచ్చేవారు. అదీ కూడా రెండు మూడు నెలలకు ఒక సారి ఇచ్చేవారు. ఇప్పటికీ రెండు నెలల జీతం ఇయ్యలేదు. ఏడాదిగా ఎదురు చూస్తున్నా ఇప్పుడు నర్సరీ స్థలంలో మెడికల్ కాలేజీ నిర్మిస్తున్నారు. ఏండ్ల కొద్ది పని చేసిన కాని ఫలితం లేకుండా పోయింది. మెడికల్ కాలేజీలో నాకు కానీ నా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.

స్వచ్ఛంద సంస్థ వారు చెల్లించాల్సింది

సుప్రజ, ఉద్యానవన శాఖ అధికారి, నర్సరీ ఇన్‌ఛార్జి

గుడిపేట్‌కు చెందిన 8 మంది కూలీలను నెలకు రూ.10 వేల చొప్పున వేతనాలు ఇచ్చేందుకు గ్రీన్ హౌస్ అర్గనైజేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. కూలీలకు రెండు నెలల వేతనాలు చెల్లించాల్సి వుంది. అది మా పరిధిలో లేదు. నేను కూడా కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించే విషయమై ఆ సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్నాను.

బోనమెత్తిన అంగన్‌వాడీలు

నవతెలంగాణ-జన్నారం



జన్నారం మండల కేంద్రంలో బోనాలతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

గత 16 రోజులుగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేస్తున్న పట్టించుకోవడం లేదని అంగన్‌వాడీలు మంగళవారం బోనమెత్తి నిరసన తెలిపారు. కార్యాలయ ఆవరణలో బోనాలు మధ్యలో పెట్టి బతుకమ్మ ఆడారు. అక్కడి నుంచి బోనాలు ఎత్తుకొని తెలంగాణ తల్లి విగ్రహం వరకు బ్యాండ్ మేళాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేసీఆర్‌కు కనువిప్పు కాలగలని కోరుతూ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, సీఐటీయూ మండల కార్యదర్శి నసీమా బేగం మాట్లాడుతూ ప్రభుత్వ పనులకు అంగన్‌వాడీలను ఉపయోగించుకొని వారికి కనీస వేతనాలు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. రెవెన్యూ, ఆరోగ్య, విద్య ఇలా అనేక శాఖల్లో పనులున్న తమతో వెట్టి చాకిరీలు చేయించుకుంటున్న ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు జమున, విజయ, లక్ష్మీ, కృపపద్మ, జయ, రమా, లక్ష్మీ పాల్గొన్నారు.

దండేపల్లి : అంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రోడ్లు ఉడ్చి నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు తుంపల రంజిత్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏండ్ల తరబడి చాలిచాలని వేతనాలతో పని చేస్తున్నామని, కనీస వేతనం రూ.26వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకార్యం, రిటర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ మండలం అధ్యక్ష, కార్యదర్శులు ప్రసన్న, అనసూర్య, మండల ఉపాధ్యక్షులు పద్మ కోశాధికారి భాగ్య, సువర్ణ, అరుణ, కళావతి, స్రవంతి, అమృత పాల్గొన్నారు.

'ప్రలోభాలకు లొంగొద్దు'

నవతెలంగాణ-కోటపల్లి

మావోయిస్టులు చూపించే ప్రలోభాలకు ప్రజలు, యువత లొంగవద్దని చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మండలంలోని శంకరాపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామంలో ఇండ్లను సోదాలు చేసి సరైన పత్రాలు లేని 35 బైకులు, 2 ఆటోలను స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుగున్నాయని, మరోవైపు ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలు వారికి సహకరించవద్దన్నారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. గ్రామంలో అసాంఘిక శక్తులకు సహకరించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎస్సై సురేష్, నీల్వాయి ఎస్సై సుబ్బారావు, టీఎస్పీఎస్పీ సిబ్బంది, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-తాండూర్

ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రేచిని శాఖ మేనేజర్ రాజేందర్ సూచించారు. శనివారం రేచినిలో రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు ఖాతాదారులకు జాతీయ సమగ్ర అవగాహన కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్గత ఫిర్యాదుల పరిష్కార విధానం, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఖాతాదారులకు బ్యాంకు సేవలు అందించే విషయంలో అధికారులు, సిబ్బంది అసంతృప్తిగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. బ్యాంకుల పేరిట వివిధ బోగస్ వ్యాపార సంస్థల ఆగడాలను అరికట్టడమే లక్ష్యంగా ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ రాయితీ కల్పిస్తుందని తెలిపారు. తమ బ్యాంకు పరిధిలో వినియోగదారులకు అన్ని రకాల బీమా సౌకర్యాలు, బంగారు ఆభరణాలపై రుణాలు, వ్యవసాయ రుణాలు పొదుపు సంఘాల రుణాలు వంటి అన్ని సేవలను రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు అందింస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, క్యాష్ ఇయర్ ముత్యాల రావు రాజేశ్వరి, రవీందర్‌గౌడ్, సంతోష్ పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధిపై అవగాహన

ఖాతాదారులు పొదుపు మార్గాన్ని పాటిస్తూ ఆర్థిక అభివృద్ధి వైపు పయనించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ దాముఖ ప్రభుదాస్ అన్నారు. మంగళవారం మండలంలోని ద్వారకపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరస్యత అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు పొదుపు మార్గంలో పయనిస్తూ ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు జమ, ఖాత, రుణ వివరాల గురించి తెలియజేశారు. సంక్షేమ పథకాల గురించి అధిక వడ్డీ పొందే మార్గాలు, ఇన్సూరెన్స్ తదితర వాటిని వివరించారు. బ్యాంకు సేవలపై కళాకారులు అవగాహనకల్పించేల ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకాపూర్ సర్పంచ్ శారద, రైతులు, సహాయక సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాయిని చాకలి ఐలమ్మ



నవతెలంగాణ-జన్నారం

రైతాంగ సాయుధ పోరాటంలో వీరవనితగా నిలిచిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిప్రదాయిని అని రజక సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర మల్లేష్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 128వ జయంతిని పురస్కరించుకోని రజక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ చౌరస్తా నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం చాకలి ఐలమ్మ భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ మాజీ మండల అధక్షుడు బోర్లకుంట ప్రభుదాస్, పట్టణ అధ్యక్షులు దుమల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరటం చేసిన వీరవనిత ఐలమ్మ అని, ఆమె చేసిన వీరోచిత పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్, రజక సంఘ నాయకులు అశోక్, భీమయ్య, లచ్చన్న, రాజన్న, మల్లయ్య, గీత, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దండేపల్లి : తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో పాల్గొని కీలక పాత్ర పోషించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో ఎందరికో స్ఫూర్తి నింపి రజాకార్ల గుండెల్లో దడ పుట్టించిన ఐలమ్మ జయంతి వేడుకలను దండేపల్లి మండల కేంద్రంతో పాటు తాళ్ళపెట్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు కటుకూరి రాజన్న, పుట్టపాక తిరుపతి, అల్వాల సత్యం మాట్లాడుతూ భూస్వాములు, నిజాం పాలనకు వ్యతిరేకంగా ఐలమ్మ సాయుధ పోరాటం చేశారన్నారు. ఆమె పోరాటం తెలంగాణ సాధన ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందని, అదే స్ఫూర్తితో పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోలిషెట్టి లింగారెడ్డి, సత్తన్న, నక్క కిషన్ పాల్గొన్నారు.

గృహహింస నిరోధంపై విస్తృత అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-రామకష్ణాపూర్



గృహహింస నిరోధంపై అవగాహన కల్పించాలని, సఖ్యత కుటుంబ సలహా వర్తిత్వ కేంద్రం నిర్వాహకులకు పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ సూచించారు. పట్టణంలోని స్థానిక సూపర్ బజార్ ఏరియాలో గల సఖ్యత కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి బాధిత మహిళలకు అందిస్తున్న సౌకర్యాలు, కౌన్సిలింగ్, తదితర వివరాలను ఫ్యామిలీ లీగల్ కౌన్సిలర్ న్యాయవాది రాజలింగు మోతెను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ బాల్య వివాహాలు, ఫోక్సో, వరకట్న వేధింపులు, మారక ద్రవ్యాలు తదితర అంశాలపై వివరించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సఖ్యత నిర్వాహకులు మేనేజర్ కొండ శ్రీనివాస్, కోఆర్డినేటర్ కలవల సతీష్ కుమార్, సభ్యులు న్యాయవాది ముల్కల కనకయ్య, ఏల్పుల వెంకటస్వామి, దుర్గం వెంకటేష్ పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-తాంసి

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఆర్డీఓ కిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. తడి పొడి చెత్త వేరు చేయాలని వివరించారు. రక్షిత మంచినీటి పథకాల



ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించాలన్నారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న రత్నప్రకాష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీఓ సుధీర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శి గంగన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటింటికి ఆరు గ్యారంటీ కార్డుల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

తుక్కుగూడలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటి కార్డులపై కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం కొనసాగిస్తున్నారు. మంగళశారం మండలంలోని భీంసరిలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అల్లూరి సంజీవరెడ్డి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటి కార్డులను పంపిణీ చేస్తూ, పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సంజీవ్, ఉపసర్పంచ్ మల్లయ్య, వెంకట్ రెడ్డి, గజానన్, రామారావు, కొండ రవి, మాజీ ఎంపీటీసీ ఆరె పోచన్న, ప్రభాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, తుడం వినోద్ పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-నార్నూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ మండలాధ్యక్షులు జాడే నాందేవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్‌చౌక వద్ద చేస్తున్న సమ్మెకు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు భాస్కర్ మద్దతు తెలిపారు. సమస్యలతో కూడినటువంటి వినతిపత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులకు కనీస వేతనం రూ.6వేలు చెల్లించాలని అంగన్‌వాడీ కేంద్రాల లాగా నిత్యవసర వస్తువులు మొత్తం పంపిణీ చేయాలని అన్నారు. రూ.3వేలతో చాలిచాలని మెస్ బిల్లులతో ఈ పథకం సాధ్యం కాదన్నారు. దసరా నుంచి అల్పాహారం పెట్టాలంటే రూ.6వేల జీతం ఇచ్చి నిత్యవసర వస్తువులు మొత్తం ప్రభుత్వం సరఫరా చేస్తేనే మధ్యాహ్నం భోజనం పెట్టగలమని అన్నారు. లేనిపక్షంలో మరో సమ్మెకు దారితీస్తుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు జాడి తాయిభాయి, సక్రవంతి, సివాబాయి, లిమునాబాయి, జైతుబాయి, మన్యబాయి ఉన్నారు.

ఉపాధ్యాయులను సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చి, ప్రధానోపాధ్యాయుడుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వెంకట్‌రావు, ఇదే పాఠశాలలో పనిచేస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు ఎంపికైన మేకల మురళీధర్‌ను మంగళవారం గ్రామసర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి పాఠశాల చైర్మెన్ నేతుల గంగన్న, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మెన్ ఆసం రవి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో స్పెషల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న స్వామి, రవికాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఎంఎస్ పోరాట ఫలితంగా లాభాల వాటా చెల్లింపు

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) పోరాట ఫలితంగానే 2022-23 వాస్తవ లాభాల పైన 32శాతం వాటాను ప్రకటించిందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలపైన 35శాతం లాభాల వాటా జాప్యం లేకుండా పంపిణీ చేయాలని పోరాటాలు చేసినట్లు గుర్తుచేశారు. దాని ఫలితంగానే మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం లాభాలు ప్రకటించిందని పేర్కొన్నారు. లాభాలవాట ప్రకటించడాన్ని సంఘం స్వాగతిస్తుందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంస్థ సంరక్షణ కోసం నిరంతరం అవిశ్రాంతంగా పోరాడుతామన్నారు.

ఎలక్ట్రిషన్, ఫిట్టర్‌లకు సీనియార్టీ ప్రకారం కౌన్సెలింగ్

నవతెలంగాణ-మందమర్రి

అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిషన్, ఫిట్టర్‌లకు పోస్టింగ్, బదిలీకి సీనియార్టీ ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించారు. మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిషన్, ఫిట్టర్లు, సర్ఫేస్ డిపార్ట్మెంట్, ఓపెన్ కాస్ట్‌లకు పోస్టింగ్ బదిలీ కోసం కౌన్సిలింగ్ ప్రక్రియ జరిగింది. ఫిట్టర్ -05, ఎలక్ట్రిషన్ -09 ఖాళీలకు గాను ఆర్కే ఓసీ- 01 ఫిట్టర్, కేకే ఓసి- 04 ఫిట్టర్, ఆర్కె ఓసీ-01 ఎలక్ట్రీషియన్, ఏరియా వర్క్ షాప్ 08-ఎలక్ట్రీషియన్ అభ్యర్థులు దరఖాస్తు పెట్టుకున్నారు. సీనియార్టీ ప్రకారం పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, డీజీఎం ఐఈడీ రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీవైపీఎం సత్యాబోస్, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని పొచ్చెర గ్రామపంచాయతీ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రతపై మంగళవారం అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భవ్, మాతృ, శిశు ఆరోగ్యంపై వైద్యులు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంది మమత సతీష్‌రెడ్డి, కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ బొమ్మెత సుభాష్, ఆరోగ్య కార్యకర్త సునీత, ఫీల్డ్ ఆసిస్టెంట్ అల్లూరి లచ్చారెడ్డి, శిక్షణ విద్యార్థులు జ్యోతి జాదవ్, దీపశ్రీ, జాడే మహేశ్వరీ, రజిత పాల్గొన్నారు.

పంట ధ్వంసం చేసిన ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట గ్రామ శివారులో పత్తి పంటను ధ్వంసం చేసిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గంగారాం తెలిపారు. ఆయన కథనం మేరకు... గ్రామ శివారులో గోమాస సుధాకర్ అనే వ్యక్తి కౌలుకు తీసుకొని పత్తి పంట వేశాడు. భూమిలోకి గౌరు భూమయ్య, గౌరు భాగ్య లక్ష్మీ, కందె పద్మలు అక్రమంగా ప్రవేశించి పత్తి పంటను ధ్వంసం చేశారు. బాధిడుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

పాతకక్షలతో ఒకరి హత్య

నవతెలంగాణ-ఉట్నూర్

పాతకక్షలను దృష్టిలో పెట్టుకొని గొంతు నులిమి హత్య చేసిన ఘటన సోమవారం రాత్రి మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై మనోహర్ తెలిపిన వివరాలు ప్రకారం... మండల కేంద్రంలోని మోమీన్‌పుర కాలనికి షేక్ ఇమ్రాన్(27), వరుసకు బంధువులైన జమిర్, ఇర్ఫాన్‌లకు పాత కక్షలు ఉన్నాయి. జమిర్, ఇర్ఫాన్ ఇద్దరు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉండి మృతుడిని రమ్మని పిలిచారు. తర్వాత ఇమ్రాన్ గొంతు నులిమి కింద పడేశారు. ఈ క్రమంలో అటుగా వెళ్లిన మృతుడు తమ్ముడు అమీర్ కింద పడివున్న అన్నను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కి రెఫర్ చేశారు. మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడు భార్య హీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జనం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శాంతినగర్‌లోని సూర్యశాంతి గణేష్ మండల్ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండప నిర్వహకులు చైర్మెన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. చైర్మెన్ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమాల్లో ముందస్తుగానే తగు చర్యలు చేపట్టడం జరిగిందని నిమజ్జన శోభాయాత్ర సమయంలో గణేష్ ఊరేగింపు వాహనాలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే నిర్వాహకులు జాగ్రత్తలు పాటిస్తూముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, రవి, రాజు, ప్రశాంత్, రంజిత్ పాల్గొన్నారు.

గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

- అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి



ఆదిలాబాద్‌టౌన్: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ తదితరులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్ గార్డెన్‌లో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని అన్నారు. తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలని కొనియాడారు. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాడిన మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. అందులో భాగంగా చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిస్తుందని, వేడుకల నిర్వహణ వలన వారు చేసిన త్యాగాలు, సేవలు స్మరించుకోవడం జరుగుతుందన్నారు. అంతకుముందు రిమ్స్ ఆవరణలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్, బీసీ సంఘం నాయకులు, ప్రజలు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజలింగు, బీసీ సంఘం నాయకులు చిక్కాల దత్తు, అశోక్ పాల్గొన్నారు.

ఇచ్చోడ : భూమి కోసం, భుక్తి కోసం ఆనాడు దొరలను ఎదిరించిన దీరాశాలి చిట్యాల ఐలమ్మ 128వ జయంతిని మండల కేంద్రంలో రజక సంఘము నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు అరుగుల గణేష్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ సెప్టెంబరు 26, 1895 బతుకమ్మ పండుగ రోజు జన్మించారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత, తొలి భూపోరాటానికి నాందిపలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్రను గుర్తించి, 2022 నుంచి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా జయంతిని, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. దీనికి సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. 50 అడుగుల చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని టాంక్ బండ్‌పై ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నారాయణ, కోశాధికారి గంగాధర్, దేవన్న, నాయకులు అరుగుల శేఖర్, పోతన్న, భూమన్న, దేవరజ్, ప్రవీణ్, కృష్ణ, రవి, రాజు పాల్గొన్నారు.

తలమడుగు : పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటాలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాటాలు ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చంటి, రజక సంఘం నాయకులు లింగన్న, గ్రామస్తులు రవి, బోండ్ల మల్లేష్, ఉద్ధావ్ పాల్గొన్నారు.



నస్పూర్ : ఐలమ్మ జయంతి వేడకల్లో కలెక్టర్ బదావత్ సంతోష్ తదితరులు

నస్పూర్ : తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. చాకలి ఐలమ్మ 128వ జయంతిని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. దీనికి కలెక్టర్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరులో ఐలమ్మ కీలక భూమిక పోశించారన్నారు. ఆమె జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిపిందని, దేశ్‌ముఖ్‌ను ఎదిరించిన వైనం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమన్నారు. 1940లో బడుగు బలహీన వర్గాల కోసం, దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు, రజాకార్ల అఘాయిత్యాలకు, ఆగడాలకు ఎదురు నిలిచి, దాదాపు పది లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి సభలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, రజక సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ కుమార్



నవతెలంగాణ-ఇచ్చోడ

కరోనా కాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన ఆశకార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ కమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఆశకార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెకు సీటీయూసీ జిల్లా నాయకులు, అంగన్‌వాడీ రాష్ట్ర నాయకురాలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు, సంక్షేమ పథకలను వర్తింపచేసి, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు పదోన్నతులు కల్పించి, వెయిటేజీ మార్కులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పారితోషికం లేని అదనపు పనులు అప్పగించవద్దని, టీబీ తెమడ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని, టీబీ, క్షయ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. క్షయ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. 2021 జూలై నుంచి డిసెంబర్ వరకు 6 నెలల పీఆర్సీ, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులను వెంటనే అందించాలన్నారు. ఆశాలకు ప్రసూతి సెలవులపై సర్క్యులర్ జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు కె.సునీత, జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, జిల్లా సంయుక్త కార్యదర్శి పవార్ జితేందర్, ఏఐటీయూ జిల్లా నాయకులు గంగయ్య, సీఐటీయూ మండల అధ్యక్షురాలు గంగమ్మ, లక్ష్మీ, సునీత పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : ఆశ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరవధిక సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా సమ్మె శిబిరం వద్ద ఆశాలు మోకాళ్లపై కూర్చొని తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ కరోనా మహమ్మారిని ఎదిరించి తమ ప్రాణాలను ఫణంగా పెట్టి గ్రామ ప్రజలకు సేవలందించినటువంటి ఆశా వర్కర్లకు నిర్ణిత వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రభుత్వ స్పందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రగతి భవనం ముట్టడి కార్యక్రమం చేపడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి సుజాత, ఆశ యూనియన్ నాయకులు స్వప్న, లక్ష్మి, ప్రేమలత, మాధవి, పద్మ, సునీత ఉన్నారు.



సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంగన్‌వాడీ ఉద్యోగుల తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరవధిక సమ్మె మంగళవారంతో 16వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా సమ్మె శిబిరం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత 16 రోజుల నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపడుతున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సమస్యలను పరిష్కారం చేసే విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు. అలాగే రెగ్యులర్ చేయాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ప్రగతి భవనం ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పార్వతి, సుజాత, మంజుల, కవిత, లక్ష్మి పాల్గొన్నారు.

నార్నూర్ : మండల కేంద్రంలో కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు మంగళవారం బీఎస్పీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కనక ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్ల మీద సవతి తల్లి ప్రేమ చూపెడుతోందని అన్నారు. అంగన్‌వాడీలకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు. బెదిరింపులు నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ వస్తే విద్యావైద్యం ఉన్నతమైన చదువులు అందిస్తామన్నారు. సమ్మెలో పార్టీ మండలాధ్యక్షుడు మాహుర్కర్ నవీన్ కుమార్, వివిధ గ్రామాల అంగన్‌వాడీలు ఉన్నారు.

ఇంద్రవెల్లి : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



అందజేసి అంగన్‌వాడీ ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల సాధన కొరకు అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె 16వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం అంగన్‌వాడీలకు నెలకు రూ.26 వేల వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమ్మె చేస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం స్పందించక పోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం దిగివచ్చి వెంటనే తమ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో అంగన్‌వాడీలు ఎన్.సుభద్ర, అర్జునే ఖుషీవర్త, కమల, ఆత్రం నాగు బాయి, హెచ్.సుభద్ర పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీలు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేసి, క్రమబద్ధీకరించాలని అన్నారు. ఉచిత ఆరోగ్య బీమా కల్పించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి లలిత, కార్యదర్శి భాగ్యలక్ష్మి, విజయ, వరలక్ష్మి, పద్మ, కె.సునీత, రాజమణి, సుజాత, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

బాసర : గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. మంగళవారం మండలంలోని బీదరెల్లి గ్రామంలోని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీలు సమస్యలను తెలియజేస్తూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కనీస వేతనం నెలకు రూ.26 వేలు, ఉద్యోగ భద్రత, 60 సంవత్సరాల వయస్సు కుదించి, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కింద అంగన్‌వాడీలకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షురాలు రజియా, ప్రేమల, లక్ష్మీ, అనసూయ, సరోజ పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి కార్మికులకు దసరా కానుకగా సంస్థలో వచ్చిన లాభాల్లో 32శాతం లాభాల వాటాను కార్మికులకు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏరియా వైస్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు లాభాల వాటా ప్రకటించినందుకు శ్రీరాంపూర్ ఏరియా కార్మికుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులు అడగకముందే కేసీఆర్ వరాలు ఇస్తూ కోల్ ఇండియాలో లేని విధంగా సింగరేణి కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏరియా జీఎం చర్చల ప్రతినిధి వెంగల కుమారస్వామి, బ్రాంచ్ సెక్రటరీలు పానుగంటి సత్తయ్య, భూపతి అశోక్, కానుగంటి చంద్రయ్య, మహిపాల్‌రెడ్డి, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీలు జగదీశ్వర్‌రెడ్డి రమేష్, శ్రీనివాస్ యాదవ్, నీలం సదయ్య, పొగాకు రమేష్, మహేందర్‌రెడ్డి, వెంకటి పాల్గొన్నారు